## పహల్గామ్ ఉగ్రవాదులపై అర్ధరాత్రి దాడులు

**మహేశ్వరం, మే 7, ప్రభాతవార్త:**
పహల్గామ్ ఉగ్రదాడితో ఒక్కసారిగా ఉలిక్కిపడిన భారత్‌దేశం యావత్ రాజకీయాలకు, మతాలకు అతీతంగా ఏకమై ముందుకు సాగుతున్న తరుణంలో పాకిస్థాన్‌లో ఉగ్రవాదుల స్థావరాలపై బుధవారం రాత్రి జరిగిన దాడుల్లో అనేకమంది ఉగ్రవాదులు హతంకావడంతో యావత్ భారత్‌దేశంలోని ప్రజలు మనదేశ భద్రతాదళాలకు అభినందనలు తెలిపారు. దాయాదులైన భారత్ పాకిస్థాన్ దేశాలమధ్య నాటి నుంచి నేటివరకు శత్రుత్వం కొనసాగుతునప్పటికీ ఏదో ఒక సమయంలో ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలకు కారణమవుతున్నాయి. కొద్దిరోజుల క్రితం పహల్గామ్‌లో పర్యాటకులపై ఉగ్రమూకలు జరిపిన దాడుల్లో అనేకమంది మరణించడంతో దేశవ్యాప్తంగా ఉగ్రదాడులపై, పాకిస్థాన్ తీరుపై ఒక్కసారిగా ఆందోళనలు, నిరసనలు పెల్లుబికాయి. దేశవ్యాప్తంగా జరిగిన ఈ ఆందోళనల్లోభాగంగా మనరాష్ట్రంలోని హైదారాబాద్ తోపాటు ప్రతిపట్టణం,మండలం,మున్సి పాల్టీల్లో అన్నిమతాలు,కులాలవారంతా ఏకమై ఉ గ్రదాడులను నిరసిస్తూ వారిపై కఠినంగా వ్యవహరించాలనే డిమాండ్‌లతోపాటు ఆందోళనలు వెల్లువెత్తాయి.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## భరతమాత నుదుటిపై 'సింధూరం'

-షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త:**
భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌పై షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్పందించారు. తీవ్రవాద శిబిరాలను పూర్తిగా తుడిచిపెట్టే శక్తి భారత ఆర్మీకి ఉందని, భారత ఆర్మీని చూసి గర్విస్తున్నానని అన్నారు. భారత ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ మన భరతమాత నుదుటిన ఉన్న సింధూరం అని, ఇది మొదటి శుభసంకేతమని అన్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్‌గామ్ ఉగ్రదాడిపై భారత్ ప్రతీకారం తీర్చుకుందని, పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై మెరుపుదాడులకు దిగడం దేశానికే గర్వకారణమని, పాకిస్థాన్‌కు ఇది చెంపపెట్టు లాంటిదని అన్నారు. అధికార, విపక్ష నేతలు, భారత ప్రజలు, ఇతర అగ్రదేశాల నాయకులు సైతం సమర్థిస్తున్నారని అన్నారు.

## కన్నులపండుగగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం

-పాల్గొన్న మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్.మల్లారెడ్డి



వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవంలో పాల్గొన్న మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త:**
కేశవరంలోని శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీస్వామి వారి కల్యాణోత్సవం ఘనంగా కన్నులపండుగగా జరిగింది. బుధవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీస్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీవేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. స్వయంభువుగా వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి, అలమేలు మంగ, పద్మావతిల సమేతంగా జరిగిన కల్యాణోత్సవం భక్తులందరికీ కనువిందుచేసింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆతరువాత భక్తులు, ప్రముఖులు ఆలయంలో శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయకమిటీ వారి ఆధ్వర్యంలో కల్యాణోత్సవం జరిగింది. ఈసందర్భంగా మాజీమంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ ఎఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, జిల్లా గ్రంధాలయ చైర్మన్ బి.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, రాష్ట్రమహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు అంజలియాదవ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ మర్యాల రమేష్, మండల బిజెపి అధ్యక్షులు టి.నరేందర్‌గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు జి.హన్మంతురెడ్డి, మాజీ ఉపసర్పంచు విశ్వేశ్, నాయకులు వంగ లక్ష్మారెడ్డి, యు.బాల్‌రామ్‌గౌడ్, భూమేశ్‌గౌడ్, లక్ష్మినారాయణ, కొమురయ్య, శ్రీరాములు, మల్లేశ్, రామస్వామి, టి.రాములు గౌడ్, పలువురు నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## నందిగామలో మంత్రికి ఘనస్వాగతం

-కదిలి వచ్చిన ఊరూవాడ తండాల గిరిజన మహిళలు



మంత్రికి ఘన స్వాగతం పలుకుతున్న గిరిజన మహిళలు

**నందిగామ, మే 7, ప్రభాతవార్త:**
నందిగామ మండలం సిడి తాండ జిపివద్ద తాజ మాజీ సర్పంచ్ జటావత్ రాజునాయక్ తన తండ్రి కీర్తిశేషులు జటావత్ పూర్యానాయక్ జ్ఞాపకార్థం నిర్మించిన ప్రయాణ ప్రాంగణాన్ని, చలివేంద్రాన్ని బుధవారం రాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. కనీవినీ ఎరుగనిరీతిలో గిరిజనమహిళలు, ప్రత్యేకకళాబృందం ఆటపాటలతో, టపాకాయలు కాలుస్తూ మంత్రికి, ఎమ్మెల్యేకు దారి పొడవునా పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. గిరిజన మహిళలతో కలిసి మంత్రి కాలినడకన వెళ్లి సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ దేవాలయానికి భూమిపూజ చేశారు. వేడుకలో తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపిడివో సుమతి, ఎంపిఓ తేజసింగ్, కార్యదర్శి రవీందర్‌నాయక్, స్థానిక గిరిజన నాయకులు జటావత్ రాందాస్, తుల్చా, ఆనంద్, జాంప, బిచ్చ, విజయ్‌నాయక్, రూప్‌సింగ్, పి.శ్రీనునాయక్, సోమ్లానాయక్, లక్ష్మణ్‌నాయక్, వార్డుమెంబర్లు శ్రీనునాయక్, గణేష్‌నాయక్, తార్య, ఈట, బోజ్యా, కృష్ణ, బద్రు, వెంకటేష్, కారోబార్ శీను, ఆస్పత్రిసిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్వాడీ టీచర్లు, కాంగ్రెస్ కార్యకర్తలు,వీర్లపల్లి అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరికలు



మాజీమంత్రి సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన నాయకులు

**నవాబుపేట, మే 7, ప్రభాతవార్త:**
మాజీమంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి సమక్షంలో బుధవారం మండల పరిధిలోని ఎక్‌మామిడి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు 30 మంది మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి ప్రోత్సాహంతో బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అభివృద్ధి మరువలేనిదని అధినేత కెసిఆర్‌పాలనలో రాష్ట్రం సుభిక్షంగా ఉందని, ఇకపై బిఆర్ఎస్‌పాలన తథ్యమని భావించి పార్టీలో చేరినట్లు మండల అధ్యక్షుడు దయాకర్‌రెడ్డి చెప్పారు. మునుముందు ఆయాపార్టీల నుండి వలసలు, భారీయెత్తున చేరికలు ఉంటాయని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల గౌరవ అధ్యక్షుడు భరత్‌రెడ్డి, సీనియర్ నాయకులు విజయ్‌కుమార్, పురుషోత్తం, శాంతకుమార్, నరేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయాలు పక్కనపెట్టి దేశానికి అండగా నిలుస్తాం..

-రాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు




సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీధర్‌బాబు

**కొత్తూర్, మార్చి 7, ప్రభాతవార్త:**
రాజకీయాలు పక్కన పెట్టి దేశానికి అండగా నిలుస్తామని రాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. దేశంలో శాంతి,సామరస్యాన్ని కాపాడుతూ, దేశరక్షణ కోసం జరుగుతున్న యుద్ధానికి తప్పకుండా కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రజలు అందరూ భారత ప్రభుత్వం వెంటనే ఉంటారని తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. బుధవారం కొత్తూర్ మున్సిపాలిటీలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి విలేకరులసమావేశంలో మాట్లాడుతూ, పాకిస్తాన్‌పై ఆపరేషన్ సింధూర్ చేపట్టిన కార్యక్రమానికి తమసహకారం ఎల్లవేళలా ఉంటుందన్నారు. ఎంతో సాహసోపేతంగా ఆర్మీ జవానులు చేపట్టిన ఈకార్యక్రమం ఎంతో గొప్పదని, కోట్లాదిమంది భారతీయులు భారత్‌వెంట అండగా నిలుస్తారన్నారు. దేశరక్షణలో తాము భాగస్వాములు అవుతామన్నారు.

# ప్రభుత్వ విజన్‌కు అనుగుణంగా నాణ్యమైన విద్య..

-తెలంగాణ స్కిల్ క్యాపిటల్ లక్ష్యంగా ప్రభుత్వం కృషి
-తెలంగాణరాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు



సమావేశంలో రాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్‌బాబు

**కొత్తూర్, మార్చి 7, ప్రభాతవార్త:**
నాట్కో ఫార్మా లిమిటెడ్ కంపెనీ సిఎస్ఆర్ నిధులతోనిర్మించిన విద్యాలయం, మౌలిక సదుపాయాలను తెలంగాణరాష్ట్ర ఐటిశాఖమంత్రి శ్రీధర్ బాబు ప్రారంభించారు. కొత్తూర్ మున్సిపాలిటీ కేంద్రంలో నాట్కోఫార్మాలిమిటెడ్ సంస్థ సిఎస్ఆర్ నిధులు రూ.3కోట్ల వ్యయంతో నిర్మించిన జడ్పి హెచ్ఎస్ పాఠశాల భవనాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యువతకు నాణ్యమైన విద్య అందించడమే మా ప్రభుత్వ ప్రథమలక్ష్యం. మౌలికసదుపాయాలు కలిగిన విద్యాసంస్థల ద్వారా సమర్థవంతమైన వనరులను తయారుచేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. తెలంగాణను స్కిల్ క్యాపిటల్‌గా తీర్చిదిద్దడమే సిఎం రేవంత్‌రెడ్డి విజన్. విద్య, వైద్యం, పరిశ్రమల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్ర అభివృద్ధికి సంకల్పబద్ధంగా ముందుకు సాగుతున్నామన్నారు. రాష్ట్రప్రభుత్వం చేపట్టిన విద్యా సంస్కరణల్లో భాగంగా ఈ పాఠశాల నిర్మాణం ఓ కీలక అడుగుగానిలుస్తుందన్నారు. ప్రభుత్వ వాతావరణాన్ని అనుకూలంగా మలచి, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో యువతను సిద్ధం చేయడమే లక్ష్యమన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, విద్యకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ ప్రతి పాఠశాలను అభివృద్ధి చేసుకుంటూ ఉపాధ్యాయులను నియమిస్తూ, ప్రాథమికస్థాయిలో ప్రామాణికతతో కూడిన విద్యను అందించడం ద్వారా ప్రైవేట్ సంస్థలు అందిస్తున్న విద్యతో పోటీపడి ప్రభుత్వ పాఠశాలలో విద్యనందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, మున్సిపల్ కమిషనర్ బాలాజీ, తహసీల్దార్ రాంరెడ్డి, ఎంపిడివో అరుంధతి, ఇంచార్జ్ ఎంఈవో అంగూర్‌నాయక్, మున్సిపల్ వైస్‌చైర్మైన్ డోలి రవి, మున్సిపల్ కౌన్సిలర్లు వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్, మాదారం నరసింహాగౌడ్, సోమ్లా నాయక్, సీనియర్ నాయకులు దేవేందర్‌యాదవ్, కాంగ్రెస్‌పార్టీ మున్సిపల్ ఉపాధ్యక్షులు బందారి భరత్‌గౌడ్, మండల అధ్యక్షులు హరినాథ్‌రెడ్డి, మాజీ ఎంపిపి గోపాల్‌గౌడ్, శివశంకర్‌గౌడ్, బాబర్‌ఖాన్, గోవర్దన్ గౌడ్, కర్రోళ్ల సురేందర్, జనిగ జగన్, ఎల్లారం శేఖర్‌రెడ్డి, ఇందూరి శ్రీనివాస్, చిల్కమరి నర్సింహ్మా, నాట్కో సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఉన్నారు.

## మేడ్చల్ జిల్లాలో మాక్‌డ్రిల్ విజయవంతం

-జిల్లా కలెక్టర్ గౌతమ్



మాక్‌డ్రిల్ కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లాకలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 7, ప్రభాతవార్త:**
కేంద్రప్రభుత్వ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లాలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారంసాయంత్రం మేడ్చల్ జిల్లా ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ ఫ్లవర్‌గ్రాండ్ అపార్ట్‌మెంట్ సముదాయంలో మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని సంబంధిత శాఖల అధికారులు నిర్వహించారు. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సందర్శించి మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సైరన్ మోగగానే ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలి? అనే విషయంపై మాక్‌డ్రిల్‌ను నిర్వహించారు. అత్యవసర పరిస్థితిలలో ఏవిధంగా అప్రమత్తంగా ఉండాలో మాక్‌డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు, ఫైర్, మెడికల్, హైడ్రా డిపార్ట్‌మెంట్స్, వివిధశాఖలు సంయుక్తంగా సమన్వయంతో ఉండి మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించటం జరిగింది. మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అక్కడ ఉండి మాక్‌డ్రిల్‌ను పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండేలా ఉండేదుకు, వారి అవగాహనకు మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించటం జరిగిందన్నారు. పహల్గామ్‌లో జరిగిన సంఘటనతో భారత్, పాక్‌ల మధ్య నెలకొన్న ఉద్రిక్తతలతో కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రజలను అప్రమత్తం చేయటానికి సైరన్ మాక్‌డ్రిల్‌కు చర్యలు తీసుకోవటం జరిగింది. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లావ్యాప్తంగా బుధవారం సాయంత్రం 4గంటల నుంచి 4.30గంటల వరకు పలుప్రాంతాల్లో మాక్‌డ్రిల్ కార్యక్రమాలను పోలీసు, ఫైర్, మెడికల్, సంబంధిత శాఖలవారు నిర్వహించి అత్యవసర పరిస్థితిలో సురక్షితంగా ఉండటానికి, ప్రజలను అప్రమత్తం చేయటానికి ప్రజలకు అవగాహన కల్పించారు.

## మండల నూతన బిజెపి అధ్యక్షుడిని అభినందించిన ఎంపి



నరేందర్‌గౌడ్‌ను అభినందించిన ఎంపి ఈటల రాజేందర్

**శామీర్‌పేట, మే 7, ప్రభాతవార్త:**
మూడుచింతలపల్లి మండల బిజెపి నూతన అధ్యక్షులుగా నియమితులైన తప్పెట్ల నరేందర్‌గౌడ్ (కేశవరం)ను మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అభినందించి సత్కరించారు. బుధవారం మూడుచింతలపల్లి మండల బిజెపి నాయకులు, జిల్లా నాయకులతో ఎంపి ఈటల నివాసానికి వెళ్లి మండల బిజెపి నూతన అధ్యక్షులు తప్పెట్ల నరేందర్‌గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ది శ్రీనివాస్‌ను, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డిని, రాష్ట్ర బిజెపి కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డిలను నూతన అధ్యక్షులు నరేందర్‌గౌడ్ సత్కరించారు.

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

-జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి



కలెక్టర్ నారాయణరెడ్డిని సన్మానిస్తున్న సయ్యద్‌సాదిక్

**కొందుర్గు, మే 7, ప్రభాతవార్త:**
రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని శ్రీరంగాపూర్, ఉత్తరాస్‌పల్లి గ్రామల్లో జరుగుతున్న రెవెన్యూ సదస్సులలో ఆయన ఆకస్మికంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి వారిచ్చిన దరఖాస్తులను స్వయంగా తీసుకొని పరిశీలించి, సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

**భూభారతితో సమస్యలు ఉండొద్దు: ఎమ్మెల్యే శంకర్**
రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం తీసుకువచ్చిన భూభారతి చట్టంతో భూ సమస్యలు లేకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రైతుల కోసమే రాష్ట్ర ప్రభుత్వం లోపాలున్న ధరణిని రద్దుచేసి, భూభారతి చట్టం తెచ్చి, దానికి చట్ట బద్ధత కల్పించిందని, ఆ ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగేవారని, ప్రజాపాలనలో భాగంగా అధికారులే గ్రామాలకు వస్తున్నారని, రైతులు వారి భూసమస్యలను అధికారులకు వివరించి సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు. భూభారతి సదస్సుకు హాజరైన కలెక్టర్ నారాయణరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లకు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ సయ్యద్ సాదిక్ ఆధ్వర్యంలో రైతులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా వారిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసదస్సులో ఆర్డీవో ఎన్ఆర్ సరిత, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, తహసీల్దార్లు కె.రమేష్‌కుమార్, జగదీశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సయ్యద్ సాదిక్, కాంగ్రెస్ జిల్లా కిసాన్ విభాగం అధ్యక్షుడు భీమిడి రోహిత్‌రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు శివకుమార్, మహేందర్‌గౌడ్, సర్వేయర్ ఆంజనేయులు, నాయకులు పురుషోత్తంరెడ్డి, మల్లేష్‌గౌడ్, టి.జంగయ్య, గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ధైర్యం డాక్టర్ బిఆర్ అంబేద్కర్

-అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న అసెంబ్లీస్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, మే 7, ప్రభాతవార్త:**
దేశంలోని కోట్లాదిమంది దళిత, గిరిజన, బహుజ నులు తలెత్తుకుని బ్రతుకుతున్నారంటే ఆధైర్యం పేరే డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి కూడలిలో చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్ విప్ మహేందరరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, ఎమ్మెల్యేలు టి.రామ్మోహన్‌రెడ్డి,బి.మనోహర్ రెడ్డి, కాలే యాదయ్యలతో కలిసి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 12 అడుగుల భారీ విగ్రహాన్ని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ ఒక చరిత్రకాదు నేటి వాస్తవానికి ప్రతీక అన్నారు. దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాల ఆత్మబంధువు అంబేద్కర్ అన్నారు.

వికారాబాద్ పట్టణ ముఖద్వారం ఎన్నెపల్లి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడం ద్వారా మన వికారాబాద్‌కు ఒక గౌరవం లభించిందని ఆయన పేర్కొన్నారు. చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ, దేశానికి దిక్సూచి చూపిన మహా నుభావుడు బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అన్ని రంగాల్లో ప్రావీణ్యం కలిగి ఉండడం వల్లనే దేశ భవిష్యత్తు ను దృష్టిలో పెట్టుకొని రాజ్యాంగ రచనకు ఆయన సేవలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ చీఫ్‌విప్ పి.మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ, అంబేద్కర్‌ను యువత స్ఫూర్తిగాతీసుకొని, వారి ఆశయాలకు అ నుగుణంగా నడుచుకోవాలన్నారు. ఓయు ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఖాసీం మాట్లాడుతూ, సమాజంలోని అసమానతల ు రూపుమాపేందుకు జీవితకాలం పోరాడిన మహవ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వారసులుగా తమ జీవిత శైలిని మార్చుకుంటూ హక్కుల కోసం పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన అనంతరం ఏపూరి సోమన్న బృందం ఆలపించిన సామాజిక స్పృహ, ఓటు హక్కు, అక్షరమే ఆయుధంగా మలుచుకొని ఆశయ సాధనకు ముందుకు వెళ్లాలి అనే పాటలు ఆహుతుల ను ఎంతగానో ఆకర్షించాయి. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆనంద్, ఫైనాన్స్ కమిటీ సభ్యులు రమేష్ మహారాజ్, డిసిసిబి డైరెక్టర్ కిషన్ నాయక్, ఆర్టీఏ మెంబర్ జాఫర్, దిశ కమిటీ సభ్యులు వడ్ల నందు, విగ్రహ ఆవిష్కరణ కమిటీ సభ్యులు, స్థానిక వివిధ రాజకీయ పార్టీల నాయకులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్కూటీని ఢీకొన్న డిసిఎం వాహనం

-యువకుడి మృతి

**పరిగి, మే 7, ప్రభాతవార్త:**
పరిగి పట్టణంలో బుధవారం ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో చిట్యాల గ్రామ గేటు దగ్గర షాద్‌నగర్ నుండి పరిగి వైపు వస్తున్న డిసిఎం వాహనం ఎదురుగా వస్తున్న స్కూటీని ఢీకొట్టింది. వివరాల్లోకి వెళితే కొందుర్గు గ్రామానికి చెందిన బోయ భాను, తనతల్లి బోయ మల్లమ్మతో కలిసి పరిగిలోని ఆసుపత్రికి వెళ్లి తిరిగి కొందుర్గు వెళుతుండగా, చిట్యాల గేటు సమీపంలో ఎదురుగా వస్తున్న డిసిఎం ఢీకొనడంతో భాను తలకు తీవ్రమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. తల్లి మల్లమ్మకు గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని, డిసిఎం నెంబర్ డిజి30టి4059 గల వాహనం డ్రైవర్ అజాగ్రత్తగా అతివేగంగానడిపి స్కూటీని ఢీకొట్టి తన కుమారుడి మరణానికి కారణమయ్యాడని, సదరు వ్యక్తిపై తగుచర్యలు తీసుకోవాలని మల్లమ్మ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

## ప్రాణం తీసిన పటేల్ చెరువు..

**బొంరాస్‌పేట్, మే 7, ప్రభాతవార్త:**
వేసవితాపంతో తోటి స్నేహితులతో కల్సి ఈతకెళ్లిన 11ఏళ్ళ పాప ప్రాణాలు బలి తీసుకుంది పటేల్ చెరువు. ఈ విషాదకర సంఘటన మండల పరిధిలోని రేగడిమైల్వార్ గ్రామంలో మధ్యాహ్నం 12 గంటలకు చోటు చేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన బలిజ ప్రవీణ్ మమత దంపతులకు ముగ్గురు సంతానం. కాగా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 3వ తరగతి చదువుతూ మృత్యువాత పడిన భవ్యశ్రీ(11) పెద్దమ్మాయి. బుధవారం మృతురాలి తల్లిదండ్రులు కుటుంబవ నుల నిమిత్తం కొడంగల్ పట్టణానికి వెళ్ళారు. ఇంట్లో మృతురాలి అమ్మమ్మ ఉన్నా అనారోగ్యంతో బాధపడుతున్నది. ఈక్రమంలో వేసవిసెలవులు కావడంతో తోటి స్నేహితులతో కల్సి ఈత సరదాతో గ్రామంసమీపంలోని పటేల్ చెరువుకు మృతురాలు మధ్యాహ్నం సుమారు 12 గంటలకు ఈతకు వెళ్ళింది. సరదాగా చెరువులో ఈతకొడుతూ మృతురాలు, ఆమె స్నేహితురాలు అక్షయ లోతు తెలియక చెరువులో మునిగిపోయారు. భయంతో తోటిపిల్లలు వేసిన అరుపులు విని పరిసరప్రాంతాల్లోని గొర్రెలకాపరులు అక్షయ ను రక్షించగా మృతురాలు భవ్యశ్రీని రక్షించలేకపోయారు. ఈవిషాద సంఘటన విని తలిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## మేడ్చల్‌లో దుకాణాల్లో చోరీ

-రూ.3.9 లక్షల వరకు నగదు అపహరణ

**మేడ్చల్, మే 7, ప్రభాతవార్త:**
గుర్తుతెలియని దుండగులు దుకాణాల్లో చోరీకి పాల్పడి నగదును దోచుకెళ్లిన సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మేడ్చల్ పట్టణంలోని అగర్వాల్ ట్రేడర్స్, మనీష్ దుకాణం మంగళవారం రాత్రి మూసివేసి తాళం వేసి ఇంటికి వెళ్లిపోయారు. బుధవారం తెల్లవారుఝామున దుకాణాలు తెరవడానికిరాగా తాళాలుపగులగొట్టి ఉన్నాయి. దుకాణాల లోపల వస్తువులు చిందరవందరగా పడి ఉన్నాయి. విషయాన్ని గమనించిన వారు చోరీ జరిగిందని గుర్తించి లోపలికి వెళ్లి చూశారు. కాగా అగర్వాల్ ట్రేడర్స్‌లో నుండి రూ.3.5 లక్షలు, మనీష్ దుకాణంలో సుమారు రూ.40వేల నగదును దోచుకెళ్లారని తెలిపారు. అనంతరం వారు మేడ్చల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు.

## బాలాజీనగర్‌లో వెల్డర్ అదృశ్యం

**ఘట్‌కేసర్, మే 7, ప్రభాతవార్త:**
వెల్డింగ్ పనికి వెళ్లిన ఓవ్యక్తి అదృశ్యమైన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ బాలాజీనగర్‌కు చెందిన ఎం.శ్రీను (55) వెల్డింగ్ పని చేస్తుండేవాడని తెలిపారు. ఈనెల 2వ తేదీన ఉదయం 9గంటలకు ఘట్‌కేసర్‌లో వెల్డింగ్ పనికి వెళ్లాడు. శ్రీను సాయంత్రం తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్‌చేయగా స్విచ్ఛ్‌ఆఫ్ వచ్చిందని తెలిపారు. అతని కోసం పరిసరాల్లో అంతటా వెతికినా ఆచూకీ లభించకపోగా బుధవారం శ్రీను కుమారుడు ఎం.ప్రభాకర్ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అదృశ్యమైన శ్రీను 5.8అడుగుల ఎత్తుంటాడని పసుపురంగు చొక్కా, నల్ల రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఈమేరకు వ్యక్తి మిస్సింగ్‌కేసు నమోదుచేసుకొని దర్యాప్తుజరుపుతున్నామని ఎస్ఐ శేఖర్ తెలిపారు.

## శ్రీరంగనాథస్వామి దేవాలయ వార్షికోత్సవాలు

**ఘట్‌కేసర్ రూరల్, మే 7, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ యంనంపేట్ శ్రీరంగనాథస్వామి దేవాలయ 17వ వార్షికోత్సవ వేడుకలు ఈనెల 8వ తేదినుండి 12వ తేదివరకు జరుగుతాయని ఆలయ అర్చకులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 8వతేదీన స్వామివారి ఆలయంలో శ్రీవిష్ణుసహస్రనామ స్తోత్రపారాయణం, విష్వక్సేన ఆరాధన, రక్షాబంధనం వంటి పూజలు ఉంటాయని తెలిపారు. ఈనెల 9 వతేదీన ఉదయం ఆరుగంటలకు సుప్రభాతసేవ, అఖండ దీపారాధన, పూర్ణాహుతి, ధ్వజారోహణ కార్యక్రమం, పదవతేదీన శ్రీగోదారంగనాథస్వామిసహిత శ్రీభూనీళాసమేత శ్రీవేంకటేశ్వరస్వామి తిరుకళ్యాణోత్సవ వేడుకలు, భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 11వతేదీన శ్రీసుదర్శన లక్ష్మీనారసింహహవనం, మహాపూర్ణాహుతి, బలిహరణ, తీర్థప్రసాద వితరణ వంటిపూజలుంటాయని తెలిపారు. 12వ తేదీన స్వామివారి తిరువీధి ఉత్సవ ముగింపు వేడుకలుంటాయని నిర్వాహకులు తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో వాసవిమాత జయంతి వేడుకలు



శ్రీకన్యక పరమేశ్వరి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**ఆమనగల్లు, మే 7, ప్రభాతవార్త:**
ఆర్యవైశ్యుల ఆరాధ్యదైవం శ్రీవాసవిమాత జయంతి ఉత్సవాలను భక్తులు భక్తిశ్రద్ధలతో అత్యంతవైభవంగా జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీకన్యక పరమేశ్వరి ఆలయంలో జరిగిన వేడుకలకు అన్నివర్గాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్‌గుప్త అధ్యక్షతన జరిగిన వేడుకల్లో వాసవిమాతకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో మహిళా భక్తులు అమ్మవారికి డోలారోహణం వంటి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులు పలు ఆధ్యాత్మికగీతాలు ఆలపించి సందడి చేశారు. కాగా వాసవిమాత జయంతి ఉత్సవాలకు హాజరైన భక్తులకు అన్నప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో భక్తులు బికుమాండ్ల శ్రీనివాస్, బికుమాండ్ల నర్సింహ్మా, కండె హరిప్రసాద్, మేడిశెట్టి శ్రీధర్, కండె లింగయ్య, శ్రీరామదూత పీఠాధిపతి శివానందస్వామి, బొజ్జ నరసింహ్మ, జూలూరి వాసు, రాజలింగం, కండె పాండురంగయ్య, వాస శ్రీనివాస్, రవింద్రనాథ్, జగన్, కొట్ర మల్లేశ్, విడియాల ప్రసాద్, కొరివి రమేశ్, మంచుకొండ విష్ణువర్ధన్, గార్లపాటి ఈశ్వరయ్య, ప్రతాప్‌కిషోర్, అర్థం లక్ష్మయ్య, అర్థం అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూరం సంబురాలు



ఆమనగల్లులో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి, హిందూ సంఘాలు

**ఆమనగల్లు, మే 7, ప్రభాతవార్త:**
పాకిస్తాన్‌లోని ఉగ్రవాదకేంద్రాలపై భారత ఆర్మీ విజయవంతంగా నిర్వహించిన ఆపరేషన్ సింధూర్‌పై ఆమనగల్లులో హర్షాతిరేకాలు వెల్లువెత్తాయి. ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలుపుతూ జాతీయ జెండాలను ప్రదర్శిస్తూ సంఘీభావ ర్యాలీ నిర్వహించారు. బిజెపి మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీను కెకె, పట్టణ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కండె హరిప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈమేరకు హైదరాబాద్–శ్రీశైలం ప్రధాన రహదారిపై సంఘీభావ ర్యాలీతో భారత ఆర్మీకి మద్దతుగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా రాజీవ్‌చౌరస్తా కేంద్రంవద్ద హరిప్రసాద్ మాట్లాడుతూ భారతదేశంపై ఉగ్రదాడిని తీవ్రంగాఖండించారు. పాకిస్తాన్ వక్రబుద్ధితో ఉగ్రవాదాన్ని పెంచి, పోషించి అమాయకప్రజలను బలి తీసుకుంటుందన్నారు. భారత త్రివిధదళాలకు, ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రభుత్వానికి దేశప్రజలు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత ఉందన్నారు. కార్యక్రమంలో రాంపాల్‌నాయక్, నాగర్‌కర్నూల్ కౌన్సిల్ సభ్యులు చెక్కాల లక్ష్మణ్, చెన్నకేశవులు, శ్రీకాంత్‌సింగ్, దుద్దు కృష్ణయాదవ్, గోరటి నరసింహ్మ, రవిరాథోడ్, పద్మ ప్రశాంత్, బిజెవైఎం మండల అధ్యక్షుడు వరికుప్పల శ్రీనివాస్, విష్ణుచారి, శ్రీనివాస్, నాగిళ్ళ బుచ్చయ్య, సక్రు నాయక్, మొక్తాల వెంకటయ్య, ఉప్పల నరసింహా, గాజుల మల్లయ్య, బిట్టు రాములు, ప్రవీణ్, సాయిబాబా, మహేశ్, మల్లేశ్, భరత్, శ్రీను, దేరంగుల పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్‌కు సన్మానం



వినోద్‌ను సన్మానిస్తున్న నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, మే 7, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని చింతకుంటతాండాకుచెందిన పాత్లవత్ వినోద్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కోఆర్డినేటర్‌గా నియమితులైయారు. ఈ సందర్భంగా వినోద్‌ను బిఆర్ఎస్ నియోజకవర్గ నాయకుడు మురళియాదవ్ బుధవారం సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ప్రజలకు పర్యావరణంపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత స్వచ్ఛంద సంస్థలపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సయ్యద్ హఫీజ్, నటరాజ్, నర్సింగరావు, బాబు రావు, జబ్బార్, అక్రమ్, రాంచంద్రయ్య, అశోక్, ఇస్మాయిల్, మల్లేష్, నర్సింహులు, పాండు, జహంగీర్, రాంచరణ్, అంజనేయులు, శివరాజ్, చందు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ గర్వకారణం

**–పహల్‌గామ్ ప్రతీకార దాడులపై సర్వత్రా హర్షం**

**షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త:**
ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతోసహా పెకలించాలని, భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, అందె బాబయ్య, బిజెపి ఎస్సీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యెంకనోళ్ల వెంకటేష్, సామాజికవేత్త వంగూరి గంగిరెడ్డి, బిఆర్ఎస్ యువ నాయకుడు ఆదిత్యరెడ్డిలు వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తంచేశారు. ఉగ్రవాదాన్ని రూపుమాపేవిధంగా లష్కర్ ఏ తోయిబా ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకొని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను ఆయన సంపూర్ణంగా అభినందించారు.

# ప్రజలను అప్రమత్తత చేయడానికే నగరంలో మాక్ డ్రిల్

**-దేశవ్యాప్తంగా ఆపరేషన్ అభ్యాస్**
**-రంగారెడ్డి జిల్లాలోని రక్షణశాఖకు చెందిన డిఆర్‌డిఎల్, ఆర్‌సిఐ మాక్‌డ్రిల్**



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, మే 7, ప్రభాతవార్త:**
రాష్ట్రరాజధాని నగరశివారులోని రంగారెడ్డిజిల్లాలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. మాక్‌డ్రిల్‌లో భాగంగానే రాష్ట్రపోలీసులు ప్రజలను అప్రమత్తం చేశారు. నగరంలోని ప్రధానమైన ప్రాంతాలతోపాటు శివారు ప్రాంతాలైన రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ పరధిలోని పలు కీలకప్రాంతాల్లో మాక్‌డ్రిల్ నిర్వహించారు. భారీగా జనసంచారము ఉండేప్రాంతాల్లో మాక్‌డ్రిల్ ఏర్పాటుకోసం ముందుగానే ఏర్పాట్లు చేసిన రాష్ట్రపోలీసులు బుధవారం ఉదయం నుంచే మాక్‌డ్రిల్ నిర్వహించే ప్రదేశాలు, అక్కడ నివసించే ప్రజలు, ప్రయాణించే వారు, తీసుకోవలసినజాగ్రతలపై తగిన సూచనలు ఇస్తూ అవగాహన కలిపిస్తూ సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియాలో ప్రచారం నిర్వహించారు. దేశభద్రత విభాగాలకు చెందిన ప్రాంతాల ప్రజలకు అక్కడ పనిచేసే అధికారులను సిబ్బందితోపాటు ఆయా ప్రాంతాల గుండా ప్రయాణం చేసేవారికి ముందుగానే పోలీసులు మాక్‌డ్రిల్ ద్వారా ఆపరేషన్ అభ్యాస్ నిర్వహించారు. మాక్‌డ్రిల్ నిర్వహణలో హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్, కమిషనరేట్‌పరిదిలోని డిసిపిలు,ఎసిపిలు వివిధ విభాగాలకుచెందిన పోలీసు ఉన్నత అధికారులు కిందిస్థాయి పోలీసుసిబ్బంది భారీయెత్తున ఈ మాక్‌డ్రిల్‌లో పాల్గొన్నారు. 54 సంవత్సరాల తర్వాత తొలిసారి పాక్, భారత్ దేశాలమధ్య యుద్ధ వాతావరణం నెలకొనడంతో తెలంగాణ రాష్ట్ర రాజధాని శివారు ప్రాంతాల్లో పోలీసులు ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందుజాగ్రత చర్యలు చేపట్టారు. ఈమాక్‌డ్రిల్ కార్యక్రమాలు అత్యంత అద్భుతంగా నిర్వహించడంతో రాష్ట్ర ప్రభుత్వం, ఆయాశాఖల అధికారులు, ప్రజలు సంతోషము వ్యక్తంచేశారు.

**ముందుజాగ్రతలో భాగంగానే మాక్‌డ్రిల్..**
మాక్‌డ్రిల్ కేవలం ప్రజలను అప్రమత్తం చేయడానికే నిర్వహించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మాక్‌డ్రిల్ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు భద్రత, రక్షణవిభాగాలకు చెందిన ఎన్‌టిఆర్‌ఎఫ్, డిఫెన్స్, ఫైర్‌సిబ్బంది మాక్‌డ్రిల్‌లో పాల్గొని యుద్ధ వాతావరణ పరిస్థితులు వస్తే ప్రజలు చేపట్టవలసిన వాటిపై ప్రజలకు అవగాహన కల్పించారు. నగరంలోని నాలుగుప్రాంతాల్లో ఈమాక్‌డ్రిల్ నిర్వహించారు. కంచన్‌బాగ్, గోల్కొండ, ఎన్ఎఫ్‌సి, అపార్టుమెంట్లు, ఇతర జనసంచారం నివసించే ప్రాంతంలోని ప్రజలకు ఆపరేషన్ అభియాస్ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతంతో అన్నోజిగూడలో సంబరాలు




జవాన్లకు సంఘీభావం తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, మే 7, ప్రభాతవార్త:**
పోచారం మున్సిపల్ అన్నోజిగూడలో భారతజవాన్లు ఆపరేషన్ సింధూర్‌ను విజయవంతం చేసినందుకు బాణాసంచాలుకాల్చి మనసైన్యానికి అభినందనలు తెలిపారు. మాజీ మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ నాయకులు టపాసులు కాల్చి జవాన్లకు సంఘీభావం తెలుపుతూ నినాదాలు చేశారు. భారత్ మాతకు జై అంటూ నినాదాలు చేస్తూ ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాలు జరిపారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్‌తోపాటు నాయకులు నల్లవెల్లి శేఖర్‌ముదిరాజ్, జితేందర్ నాయక్, కెఎం.రెడ్డి, జంగయ్యయాదవ్, జవాజీ అశోక్, అంజాద్‌ఖాన్, బోయపల్లి రాజేశ్వర్‌రెడ్డి, ఎన్.మురళి, రఘురామ్‌రెడ్డి, బాలగోని శ్రీధర్‌గౌడ్, కొమ్ముల ప్రశాంత్, రవినాయక్, రామునాయక్, యువజనసంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రత్యేక అధికారికి ఆత్మీయ వీడ్కోలు



ప్రత్యేక అధికారి రాజారత్నంను సన్మానిస్తున్న అధికారులు

**కేశంపేట, మే 7, ప్రభాతవార్త:**
కేశంపేట మండల ప్రత్యేక అధికారి రాజారత్నం పదోన్నతిపై నారాయణపేట జిల్లాకు ఆత్మప్రాజెక్టు డైరెక్టర్‌గా వెళ్ళుతున్న సందర్భంగా బుధవారం కేశంపేట మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలోని సమావేశం మందిరంలో ఆయనకు వీడ్కోలు, సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ఎంపిడిఓ రవిచంద్రకుమార్‌రెడ్డి అన్నారు. ఈసందర్భంగా రవిచంద్రకుమార్ మాట్లాడుతూ, మండల ప్రత్యేక అధికారిగా ఆయన మండల అభివృద్ధి కొరకు చేసిన సేవలను కొనియాడారు. ఆయనను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని తోటిసిబ్బందికి సూచించారు, అనంతరం మండలకేంద్రంలోని వివిధశాఖలకు చెందిన ఉద్యోగులు ఆయనకు పూలమాలలువేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆజంఅలీ, మండల వైద్యాధికారిణి నిఖిత, ఎంపిఒ కిష్టయ్య, ఏపిఓ అజీజ్, ఈజీఎస్ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**–మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా**



మధ్యాహ్న భోజనం వడ్డిస్తున్న చైర్మన్ యాట గీతనర్సింహ్మా

**ఆమనగల్లు, మే7, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయరంగాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతనర్సింహ్మా అన్నారు. ఉచితకరెంటు, రైతుభరోసా, రుణమాఫీ, ధాన్యంకొనుగోలు, సన్నాలకు బోనస్ వంటిపథకాలు అందుకు ఉదాహరణగా ఆమె అభివర్ణించారు. ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటుతో అన్నదాతలు ఉత్సాహంగాసాగుచేస్తూ పంట దిగుబడులను అధికమొత్తంలో పొందుతున్నట్లు ఆమె ఆశాభావం వ్యక్తంచేశారు. ఆమనగల్లు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో చైర్మన్ యాట గీత భర్త యాట నర్సింహ్మా ధాన్యంతీసుకువచ్చే రైతులకొరకు ఏర్పాటుచేసిన మధ్యాహ్న భోజన కేంద్రాన్ని బుధవారం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి చైర్మన్ గీత పరిశీలించారు. అనంతరం రైతులకు ఆహారాన్ని వడ్డించారు. ఈసందర్భంగా చైర్మన్ గీతనర్సింహ్మా మాట్లాడుతూ రైతన్నకు వెన్నుదన్నుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సర్కారు ఉంటుందన్నారు. అకాలవర్షాలతో నష్టపోయిన రైతన్నలకు ప్రభుత్వం అండగానిలుస్తుందని చెప్పారు. మధ్యదళారులను ఆశ్రయించకుండా రైతన్నలు ప్రభుత్వం ఏర్పాటుచేసిన వరి కొనుగోలుకేంద్రాలలోనే ధాన్యం విక్రయించుకుని లబ్ధిపొందాలని ఆమె రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులు ఇబ్బందులు పడకుండా తగిన వసతులు కల్పించాలని చైర్మన్ యాట గీతనర్సింహ్మా సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు వస్పుల శ్రీశైలం, కండె పాండురంగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు తెల్గమళ్ళ జగన్, దావ ధనంజయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వస్పుల శ్రీకాంత్, ఎంగలి ప్రసాద్, ఖాదర్, కరీం, కసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఖాదర్‌ఖాద్రి, మల్లేశ్‌నాయక్, కాలె మల్లయ్య, ఫరీద్, రఫీ, కొప్పు విజేందర్, నాజర్, మహేశ్, శివ, గౌస్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా మేడే జెండా ఆవిష్కరణ

**దౌల్తాబాద్, మే 7, ప్రభాతవార్త:**
మేడే వారోత్సవాలలో భాగంగా దౌల్తాబాద్ మండలంలోని నీటూర్ గ్రామంలో 139వ మేడే జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మేడే జెండాను నీటూర్ మాజీసర్పంచ్ సున్నపు వెంకటప్ప ఎగురవేశారు. అనంతరం ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి ఎండి మహమూద్ మాట్లాడుతూ, మేడే విశిష్టత గురించి తెలియజేశారు. కార్మికుల హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నందున 20వతేదీన జాతీయస్థాయిలో నిర్వహించే ధర్నాలో అధిక సంఖ్యలో పాల్గొని కార్మిక హక్కులను కాపాడుకోవాలని మండల కార్యదర్శి మూతుల రాజు అన్నారు. వ్యవసాయ కార్మికులకు రోజుకు ఒక్కరికి రూ.700 చొప్పున కూలీ చెల్లించాలని వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ఉపాధ్యక్షులు రహీం అన్నారు. గ్రామాలలో మహిళలపై వివక్షతచూపించి ఉపాధికూలీలకు పురుషులతో సమానంగా కూలీనివ్వాలని కొడంగల్ ఏరియా మహిళా నాయకురాలు అనంతమ్మ అన్నారు. ఈకార్యక్రమంలో వివిధమండలాల సిపిఐ నాయకులు మల్లప్ప,సురేష్‌గౌడ్, ఎండి రఫీ,శ్యాంసుందర్,బాలప్ప,హన్మంతు, బందెప్ప,ముస్తఫా,భీములు, శ్రావన్‌కుమార్,రాజు,సాయిలు,పాషా,జగన్, వెంకటప్ప,ఎల్లప్ప,రమేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల ఆరోగ్య పరీక్షలపై అభ్యంతరం

**-సిఎస్సీ హెల్త్‌కేర్ పేరిట పరీక్షలు**
**-అనుమానంతో కార్మికుల నిలదీత**
**-తెల్లమొఖం వేసిన సిఎస్సీ సంస్థ ప్రతినిధులు**



ఆందోళన వ్యక్తం చేస్తున్న భవన నిర్మాణ కార్మికులు

**ఆమనగల్లు, మే 7, ప్రభాతవార్త:**
ఆరోగ్య పరీక్షల పేరిట భవన నిర్మాణ, పేయింటర్ కార్మికులను ఓస్వచ్ఛంధ సంస్థ మోసం చేసేందుకు ప్రయత్నించగా, పరీక్షలపై అనుమానం వచ్చి కార్మికులు సదరువ్యక్తులను నిలదీయడంతో వారు పలాయానంచేసిన సంఘటన ఒకటి ఆమనగల్లులో చోటు చేసుకుంది. వివరాలలోకి వెళితే... భవన నిర్మాణ, పెయింటర్ కార్మికులకు ఉచితంగా 32 రకాల ఆరోగ్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు గత కొంత కాలంగా సిఎస్సి హెల్త్‌కేర్ సంస్థ ఆమనగల్లు భవన, పెయింటర్ కార్మికులకు వ్యక్తిగతంగా ఫోన్‌లో సమాచారం చేరవేసింది. ఈమేరకు బుధవారం ఉదయం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ఆరోగ్య పరీక్షలకు సంబంధించిన బ్లడ్ శాంపిల్ సేకరణ ఉంటుందని సమాచారం అందించింది. సిఎస్సి సంస్థ తరపున అన్నారం వంశీ, కావటి దినేష్ అనే ఇద్దరు యువకులు ఆమనగల్లుకు వచ్చి మున్సిపాలిటీ కార్యాలయం వద్ద కార్మికుల బ్లడ్ శాంపిల్ సేకరణ ప్రారంభించారు. ఆరోగ్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవడానికి భవన నిర్మాణ కార్మికులతోపాటు పెయింటర్ కార్మికులు పెద్ద సంఖ్యలో మున్సిపాలిటీ కార్యాలయం వద్దకు తరలివచ్చారు. ఈసందర్భంగా సంస్థకు చెందిన యువకులు రోడ్డు మీదనే కార్మికుల బ్లడ్ శాంపిల్ సేకరణ మొదలుపెట్టారు. బ్లడ్ శాంపిల్ సేకరణకు కావలసిన సరైన సామగ్రి లేకపోవడంతో అనుమానం వచ్చి బాపూజి తాపీమేస్త్రీసంఘం అధ్యక్షుడు దూసకంటి యాదయ్య, గౌరవ అధ్యక్షులు గంగిశెట్టి సురేందర్, ఉపాధ్యక్షుడు జల్ద చంద్రమౌళి, కోశాధికారి జహంగీర్‌లు ఆ యువకులను నిలదీశారు. ఎవరు మిమ్మల్ని పంపించింది? అనధికారికంగా బ్లడ్‌శాంపిల్ ఎందుకు తీసుకుంటున్నారని జహంగీర్ ప్రశ్నించారు. దీంతో ఆ యువకులు ఖంగుతిని సరైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానాలకు మరింత బలం చేకూరింది. వెంటనే అధ్యక్షుడు జహంగీర్ షాద్‌నగర్ డివిజన్ లేబర్ అధికారికి విషయం వివరించగా, దానికి లేబర్ కార్యాలయంకు ఎటువంటి సంబంధం లేదని అనధికారికంగా వచ్చినట్లు అనుమానం వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు ఆందోళనచెంది యువకులను తీవ్రంగా హెచ్చరించి పంపించి వేశారు. కాగా అంతకుముందు కార్మికులు విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకుపోగా తేలికగా తీసుకుని వెనక్కి పంపించి వేసినట్లు కార్మికులు తెలిపారు. ఈసందర్భంగా బాపూజి తాపీమేస్త్రీ సంఘం అధ్యక్షుడు దూసకంటి యాదయ్య, జహంగీర్, చంద్రమౌళి మాట్లాడుతూ గతంలో కార్మికుల ఆరోగ్య పరీక్షల పేరిట సిఎస్సీ సంస్థ తప్పుడు లెక్కలు చూపించి కార్మికుల వెల్ఫేర్ బోర్డులో కోట్లనిధులు కాజేసినట్లు ఆరోపణలు ఉన్నాయన్నారు, దీంతో అనుమానంతో ఈరోజు సిఎస్సి సంస్థకు రక్తపరీక్షలకు కావలసిన బ్లడ్ శాంపిల్ ఇవ్వకుండా నిలదీశామని తెలిపారు. కార్మికులను మోసం చేసే సంస్థల పట్ల ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు ఎమ్మెల్యే పర్యటన

**జిల్లెడు చౌదరిగూడ, మే 7, ప్రభాతవార్త:**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పర్యటించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు బుదవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలో జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు.

## ఘనంగా అల్లూరి సీతారామరాజు వర్ధంతి



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

**కేశంపేట, మే 7, ప్రభాతవార్త:**
తెల్లదొరల గుండెల్లో నిద్రపోయిన వీరుడు అల్లూరి సీతారామరాజు అని బిజెవైఎం రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి ముల్తంకర్ శివాజీ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెల్లదొరల చేతిలో దోపిడీకి గురవుతున్న గిరిజనులను ఏకంచేసి బ్రిటిష్‌వారి గుండెల్లో గుబులు పుట్టించిన వీరుడు అల్లూరి అని అన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని భారతీయులందరం ఏకం కావాలని ఆయన అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో గడ్డమీది రాములు, బాలస్వామి, తిరుమణి మణికంఠ, నక్క శ్రీనివాస్, పాలాది శ్రీనివాస్, లిక్కి ఆంజనేయులు, శివగౌడ్, రాజు, చంద్రశేఖర్, దిద్యల రవిచారి, భాస్కర్‌లు పాల్గొన్నారు.

## రైతు ముంగిట శాస్త్రవేతలు కార్యక్రమం విజయవంతం

**మొయినాబాద్, మే 7, ప్రభాతవార్త:**
మండల వ్యవసాయ అధికారిణి అనురాధ అధ్యక్షతన మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామంలో ఏర్పాటుచేసిన రైతు ముంగిట శాస్త్రవేతలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ శాఖ సంయుక్తంగా మొయినాబాద్ మండలంలోని నక్కలపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ రైతుముంగిట శాస్త్రవేతలు కార్యక్రమంలో సీనియర్ శాస్త్రవేత డా.ఎస్.జి.మహదేవప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ వానాకాలం పంటకు ముందుగా పచ్చి రొట్టెపైర్లను సాగునేలలో కలియదున్ని, నేల సారాన్ని పెంచి నేల ఆరోగ్యాన్ని వృద్ధిచేయడమే కాకుండా రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తే సాగు ఖర్చును తగ్గించుకోవచ్చని తెలిపారు. డా.రమేష్ శాస్త్రవేత మాట్లాడుతూ అపరాలు కందిపంటలలో యాజమాన్య పద్ధతులను గురించి వివరించారు. జిల్లా వ్యవసాయ అధికారి నరసింహారావు మాట్లాడుతూ వ్యవసాయ విశ్వ విద్యాలయం, వ్యవసాయ శాఖ సహాయ సహకారాలను రైతులకు అందజేయడంవలన రైతులు దీనిని సద్వినియోగించుకొని సమన్వయంతో వివిధ పంటలను సాగుచేసి అధిక లాభం పొందగలరని తెలిపారు. అదేవిధంగా సహాయ వ్యవసాయ సంచాలకులు బిజె.సురేష్ మాట్లాడుతూ బయోఫర్టిలైజర్స్ వాడకం, వాటి ఉపయోగాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయఅధికారి పి.అనురాధ మాట్లాడుతూ రైతులు మార్కెట్లో విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు రసీదులను తీసుకొని వాటిని భద్రపరుచుకొని కష్టసమయాలలో నష్ట పరిహారాన్ని పొందడానికిగల అవకాశాలను వివరించారు. కార్యక్రమంలో ఎంపిడివో బి.సంధ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు సునీల్, కుమార్, పంచాయతీ సెక్రటరి, యాదగిరి రైతులు, గ్రామ నాయకులు నిరంజన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ దళాల పనితీరు దేశానికే గర్వకారణం

**–మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్**

**షాద్‌నగర్, మే 7, ప్రభాతవార్త:**
ఉగ్రవాద నిర్మూలనే లక్ష్యంగా భారత సాయుధ దళాలు 'ఆపరేషన్ సింధూర్' పేరుతో జరిపిన దాడులు గర్వకారణమని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్యయాదవ్ అన్నారు. పహల్‌గామ్ ఉగ్రదాడిలో భారతదేశ అమాయక ప్రజల ప్రాణాలు తీసి దేశం మొత్తం కన్నీరు పెట్టించిన ముష్కరులపై తమదైన శైలిలో ధీటైన సమాధానం చెప్పిన భారతదేశ రక్షణ వ్యవస్థ పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఉగ్రవాదం పూర్తిస్థాయిలో కనుమరుగు కావాలని ఆకాంక్షించారు.

## ఉచితంగా మజ్జిగ పంపిణీ

**ఆమనగల్లు, మే 6, ప్రభాతవార్త:**
ఆమనగల్లు సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో సత్యసాయి భక్తులు మంగళవారం ఈశ్వరమ్మ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. భగవాన్ సత్యసాయి మాతృమూర్తి ఈశ్వరమ్మ పేరిట ప్రతి ఏడాది మే 6న ఈశ్వరమ్మ దినోత్సవం జరుపుకుంటారు. ఈసందర్భంగా సత్యసాయి భక్తులు సేవాకార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ ఆవరణలో సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో కొనసాగుతున్న చలివేంద్రం వద్ద సేవా సమితి కన్వీనర్ దొంతు శ్రీను అధ్యక్షతన ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. భగవాన్ సత్యసాయి చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ప్రముఖ సీనియర్ వైద్యులు, సాయిరాం భక్తుడు దొంతు పుల్లయ్య ముఖ్య అతిథిగా విచ్చేసి పూజలు ప్రారంభించారు. హారతి అనంతరం నిర్వాహకులు ప్రజలకు మజ్జిగపంపిణీచేశారు. ఈకార్యక్రమంలో కన్వీనర్ దొంతు శ్రీను, ఆమనగంటి సంజీవ్‌కుమార్, దాస శ్రీనివాస్, బ్రహ్మం, శ్రీశైలం తదితరులు ఉన్నారు.

## పార్టీ బలోపేతానికి సమష్టిగా కృషిచేస్తా

**–బిజెపి మండల పార్టీ అధ్యక్షులు మురళీధర్‌రెడ్డి**

**కొడంగల్, మే 7, ప్రభాతవార్త:**
కొడంగల్ మండలంలో బిజెపి పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార ్యకర్తలతో కలిసి సమష్టికృషి చేస్తానని బిజెపి మండల పార్టీ నూతన అధ్యక్షులు అన్నారం మురళీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కొడంగల్ మండలంలో క్షే త్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతంచేస్తూ మండలంలో అధికారమే లక్ష్యంగా సమన్వయంతో సమష్టికృషితో పార్టీని అడుగులు వేయిస్తానని అన్నారు. తనపై పూర్తినమ్మకంతో మండలబిజెపి నూతన అధ్యక్షుడిగా నియమించినందుకు గాను మహబుబ్‌నగర్ ఎంపి డి.కె.అరుణ, నారాయణపేట్ జిల్లా అధ్యక్షులు సత్తయ్యయాదవ్, సీనియర్‌నాయకులు పున్నంచంద్ లాహోటీ, ప్రతాప్‌రెడ్డి, అడ్వకేట్ బస్వరాజ్‌లకు అన్నారం మురళీధర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఇచ్చిన హామీలు తప్పక నెరవేరుస్తాం..

**–అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్**

**వికారాబాద్, మే 7, ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమపథకాలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అసెంబ్లీ స్పీకర్, స్థానిక ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లాఅధ్యక్షులు టి.రామ్మోహన్‌రెడ్డి, తాండూరుఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డిలు అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని సత్య భారతి ఫంక్షన్ హాల్‌లో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా సిఎం రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ ఆదేశాలతో మీటింగ్‌పెట్టడం జరిగిందన్నారు. ప్రతిగ్రామంలో కాంగ్రెస్‌పార్టీ సంస్థాగత నిర్మాణం కొరకు గ్రామ స్థాయి వరకు పార్టీ పటిష్టతకు కృషి చేయాలని ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో మీటింగ్ లు పెట్టాలని చెప్పారని, ఎవరైతే 2017 కంటే ముందు పార్టీలో ఉన్నవారికి నూతన మండల అధ్యక్షులుగా, పార్టీ అధ్యక్షులుగా అవకాశంలో ఇవ్వాలని పార్టీ అధిష్టానం నుంచి ఆదేశాలు ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షుడు రమేష్ మహరాజ్, మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, ఏఐసిసి సంతోష్, పిసిసి పరిశీలకులు వినోద్‌కుమార్, నరేందర్, టిపిసిసి జనరల్ సెక్రటరీ ధారాసింగ్, గ్రంథాలయ చైర్మెన్ రాజేశ్వర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.